జగనన్న సురక్ష..
జనానికి భరోసా

వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు భరోసా లభించిందని నాయకులు అన్నారు. టెక్కలి, పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తోందని అన్నారు. సురక్ష కార్యక్రమాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.


టెక్కలి: చాకిపల్లిలో ధ్రువపత్రాలు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి


కోటబొమ్మాళి: కురుడులో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు


సంతబొమ్మాళి: చిన్నతుంగాం గ్రామంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి


నందిగాం:బెజ్జిపల్లిలో సర్టిఫికెట్లు అందజేస్తున్న కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్


సోంపేట: మామిడిపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ నిమ్మన దాస్


మందసలో జరిగిన జగనన్న సురక్షలో మాట్లాడుతున్న ఎంపీడీఓ వాయలపల్లి తిరుమలరావు


కవిటి:బిగొనపపుట్టుగలో సర్టిఫికెట్లు అందిస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్


ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురంలోని 21, 22 సచివాలయంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి


వజ్రపుకొత్తూరు రూరల్: మెట్టూరులో ధ్రువపత్రాలను అందజేస్తున్న మండల ప్రత్యేక ఆహ్వానితులు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్


కాశీబుగ్గ: 8వవార్డు నర్సిపురంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు


కంచిలి: మఠం సరియాపల్లిలో ధ్రువపత్రాలు అందిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు


కంచిలి:కొల్లూరులో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న సమన్వయకర్త పిరియా సాయిరాజ్


పలాస: కేదారిపురంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు

క్లుప్తంగా

రోడ్డు పనులకు శంకుస్థాపన


సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న గురుమూర్తి

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి అన్నారు. బూర్జపాడు పంచాయతీ డొంకూరు సముద్ర తీరంలో పొగురు గెడ్డ వద్ద ఉపాధి హామీ పథకం నిధులు రూ.10 లక్షలతో 350 మీటర్ల మేర సీసీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే లక్షలాది రూపాయలు వెచ్చించి తీర ప్రాంతానికి అందమైన తారు రోడ్డును వేసినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బుడ్డ ముఖలింగం, మత్స్యకార గ్రామాధికారి బుడ్డ పాపయ్య, నాయకుడు బుడ్డ కల్యాణ్ పాల్గొన్నారు.

పాఠశాలకు టేబుళ్ల వితరణ


టేబుళ్లను అందజేస్తున్న దాత గోపాల్

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు దాతలు నాలుగు టేబుళ్లను వితరణ చేశారు. పలాస పురుషోత్తపురం గ్రామానికి చెందిన క్రీడా ప్రోత్సాహకులు బద్రి గోపాల్ వీటిని ప్రధానోపాధ్యాయుడు సోమేశ్వరరావు మంగళవారం అందజేశారు. ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

నౌపడ స్టేషన్‌ను సందర్శించిన డీఆర్‌ఎం

టెక్కలి రూరల్: నౌపడ రైల్వే స్టేషన్‌ను వాల్తేర్ డీఆర్‌ఎం అనూప్ శతపతి మంగళవారం సందర్శించారు. గుణుపూర్-రాయఘడ రైల్వే స్టేషన్ల పరిశీలనలో భాగంగా ఇక్కడకు వచ్చిన ఆయన్ని స్థానికులు కలిసి నౌపడ ఆర్‌ఎస్‌లో ఫలక్‌నుమా, కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్ట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే టెక్కలి స్టేషన్‌లో రాజారాణి ఎక్స్‌ప్రెస్‌ను నిలపాలని కోరారు. అండర్ ప్యాసేజ్‌ల్లో వర్షం నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

20న రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

టెక్కలి: ఈ నెల 20వ తేదీన టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియలో భాగంగా ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ రోజు ఉదయం పది గంటలకు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులంతా పోలింగ్ కేంద్రాల వారీగా బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలతో హాజరు కావాలని సూచించారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సీ కార్యదర్శిగా సునీల్‌కుమార్



కాశీబుగ్గ: జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) పలాస నియోజకవర్గ అధ్యక్షుడుగా బొంపల్లి సునీల్‌కుమార్‌ను నియమిస్తూ ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కదిరి రాము ఆదేశాలు జారీ చేశారు. పలాస యూత్ అసోసియేషన్‌లో సునీల్‌కుమార్ ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. మున్సిపాలిటీలోని 20వవార్డు లేబరుకాలనీలో నివసిస్తున్నారు. సేవాదృక్పథం ఉన్న సునీల్‌కుమార్ నియామకంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.

మందసలో నేత్ర వైద్య శిబిరం


నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యులు

మందస: మందస పట్టణంలోని భగవాన్‌శ్రీసత్యసాయి సేవాసమితి(బృందావనం)లో మంగళవారం మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా అంధత్వ నివారణ నిర్మూలనసంస్థ, శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 103 మందికి వైద్య పరీక్షలు చేశారు. వీరిలో 33 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. శిబిరానికి వచ్చిన రోగులకు పులిహోర, మజ్జిగ అందజేశారు. కార్యక్రమంలో ఆప్తామిలిక్ అధికారి సి.నారాయణరావు, క్యాంప్ ఇన్‌చార్జి టి.రామారావు, సేవాసమితి కన్వీనర్ పూణ్ణ ఈశ్వరరావు ఉన్నారు.

విద్యార్థినికి అభినందన

వజ్రపుకొత్తూరు రూరల్: ఒంకులూరు గ్రామానికి చెందిన కొండాపు ఇందు ట్రిబుల్ ఐటీ (నూజివీడు బ్రాంచి)కు ఎంపికైంది. ఈమె పదో తరగతిలో 590 మార్కులు సాధించింది. ట్రిబుల్ ఐటీకి ఎంపికైన ఇందును వైఎస్సార్‌సీపీ నాయకులు జోగి అప్పారావు, మోహన్, ఒడబలిజ సంఘ అధ్యక్షుడు లండ శ్రీను, చీకటి ధనుంజయ, ప్రధానోపాధ్యాయులు డొక్కరి జనార్దన మంగళవారం అభినందించారు.

తప్పుడు ఆరోపణలు తిప్పికొట్టండి

- టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి
- ఆనందపురంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'


కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దువ్వాడ వాణి

నందిగాం: పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 95 శాతానికి పైగా నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు చేస్తున్న తప్పుడు ఆరోపణలను ప్రజలు తిప్పి కొట్టాలని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి పిలుపునిచ్చారు. ఆనందపురం గ్రామంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తితో కలిసి 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను తెలియజేశారు. చేకూరిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా.. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలను ప్రతిఒక్కరూ ఎండగట్టాలని కోరారు. సేవ చేస్తున్న వలంటీర్లను, దేశంలో మార్పు తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థను దిగజార్చి మాట్లాడుతున్న వారికి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు పేదలను చంద్రబాబు కనీసం పట్టించుకోలేదన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఓటీఎస్ డబ్బులు చెల్లించినా పట్టాలు ఇవ్వలేదని, జగనన్న కాలనీలో విద్యుత్ కల్పనలో సమస్యలు ఉన్నాయని..వీటిని పరిష్కరించాలని పలువురు సమన్వయకర్త వాణి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆమె అధికారులతో మాట్లాడి.. బుధవారం సాయంత్రానికి ఓటీఎస్ పట్టాలు అందజేయాలని ఆదేశించారు. సర్పంచ్ బాబూరావు, జేసీఎస్ కన్వీనర్ జద్యాడ జయరాం, నాయకులు ఆర్.ధర్మారావు, తమిరె ఫాల్గుణరావు, కింతల ధర్మారావు, కణితి నారాయణమూర్తి, బాలక మధు, మాదిన గోపాలకృష్ణ, కోనారి రామారావు, అంబోడి విష్ణు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆనవాళ్లు.. సంక్షేమ పథకాలు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో జెడ్పీ చైర్‌పర్సన్ విజయ


సంక్షేమ పథకాల బ్రోచర్లను అందజేస్తున్న పిరియా విజయ, సాయిరాజ్

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ పథకాలన్నీ అభివృద్ధికి ఆనవాళ్లుగా నిలుస్తున్నాయని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కేశవపురం గ్రామ సచివాలయం పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించి మాట్లాడారు. ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ మాట్లాడుతూ.. 14 ఏళ్ల టీడీపీ ప్రభుత్వ హయాంలో చేయలేని అభివృద్ధి నాలుగేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిందన్నారు. కుల మతాలకు అతీతంగా, రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా అర్హులందరికీ లబ్ధి చేకూర్చేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్‌పర్సన్ సల్ల సుగుణ, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, ఎంపీపీలు బోర పుష్ప, పైలా దేవదాసురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ రాజారెడ్డి, సర్పంచ్ గుజ్జు ఢిల్లీరావు, ఎంపీటీసీ సభ్యుడు ఎం.చక్రవర్తిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, లోపింటి దీనబందురెడ్డి, సల్ల దేవరాజు, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, నీలాపు చంద్రయ్యరెడ్డి, రాంపత్ని చిట్టిబాబు, ఉప్పాడ రాజారెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలలో ఐఎఫ్‌పీ బోర్డు ఏర్పాటు


ఐఎఫ్‌పీ బోర్డును ప్రారంభిస్తున్న దృశ్యం

కంచిలి: ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న 'ఇంటరేక్టివ్ ఫ్లాట్ ప్యానెల్'బోర్డుల నిర్వహణతో విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని ఎంపీడీవో చల్లా శ్రీనివాసరెడ్డి అన్నారు. మఠం సరియాపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఐఎఫ్‌పీ బోర్డులను మంగళవారం ప్రారంభించారు. మండల వ్యాప్తంగా నాడు-నేడు ఫేజ్-1 కింద ఎంపికైన ఏడు ఉన్నత పాఠశాలల్లో 47 బోర్డులను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో 15 స్మార్ట్ టీవీలను విద్యా బోధన కోసం ఏర్పాటు చేశామని ఎంఈవో-1 ఎస్.శివరాంప్రసాద్ తెలిపారు. మిగిలిన పాఠశాలలకు కూడా బోర్డులు, టీవీలను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. పాఠశాల హెచ్ఎం భాస్కరరావు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై దృష్టి సారించాలి


చుక్కలు మందు వేస్తున్న దృశ్యం

సంతబొమ్మాళి: విద్యార్థులు ఆరోగ్యంపై దృష్టిసారించాలని సంతబొమ్మాళి సర్పంచ్ పిలక బృందాదేవి అన్నారు. దీర్ఘాయువు ఆయుర్వేద కేంద్ర ఆధ్వర్యంలో వికాస తరంగిణీ ద్వారా నౌపడ, సీతానగరం ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు స్వర్ణామత ప్రాశన చుక్కలను మంగళవారం వేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. 16 ఏళ్లలోపు పిల్లలకు ఈ ఆయుర్వేద ఔషధం వేయటం వల్ల జ్ఞాపిక, రోగ నిరోధకశక్తి పెరుగుతోందన్నారు. కార్యక్రమంలో వికాసతరంగిణీ సభ్యులు పి.రవికుమార్‌రెడ్డి, వాసుదేవరావు, బి.సోమేశ్వరరావు, ఎస్.తిరుపతిరెడ్డి ఉన్నారు.

ఎరువులు పంపిణీ


ఎరువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

వజ్రపుకొత్తూరు రూరల్: పెద్దబొడ్డపాడు రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు రాయితీపై ఎరువులను మంగళవారం పంపిణీ చేశారు. సర్పంచ్ తమ్మినాన ఢిల్లీరావు రైతులకు వీటిని అందజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు హనుమంతు అప్పలస్వామి, వ్యవసాయాధికారులు జోత్స్న, ఉదయ్, తమ్మినాన శ్రీకాంత్, సంతోష్ ఉన్నారు.

సంపద కేంద్రం పరిశీలన


మొక్క నాటుతున్న దృశ్యం

కోటబొమ్మాళి: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో పారిశుద్ధ్యం క్షీణించకుండా ప్రత్యేక దృష్టి సారించామని టెక్కలి డీఎల్‌పీవో ఐ.వి.రమణ అన్నారు. రేగులపాడులోని చెత్తసంపద కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలపై సమీక్షించారు. అనంతరం సంపద కేంద్రం వద్ద కొబ్బరిమొక్కలను నాటారు. పంచాయతీ కార్యదర్శి నరేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

ఉమెన్‌చాంది మృతికి సంతాపం

టెక్కలి: కేరళ మాజీ ముఖ్యమంత్రి ఉమెన్‌చాంది మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆ పార్టీ నాయకులు అన్నారు. ఆయన మృతి పట్ల నాయకులు పి.పరమేశ్వరరావు, కె.మధుసూదనరావు, చింతాడ దిలీప్, పి.ఆనంద్, ఎస్.ధర్మారావు తదితరులు సంతాపం తెలియజేశారు. 12 సార్లు ఎమ్మెల్యేగా, రెండు పర్యాయాలు కేరళ ముఖ్యమంత్రిగా నిజాయితీగా సేవలందించారని గుర్తు చేశారు.

అభివృద్ధి పనులకు ప్రాధాన్యం


కమ్యూనిటీ హాల్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ రామారావు

కంచిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మఠం సరియాపల్లి గ్రామంలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. ఐదు లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను మంగళవారం ప్రారంభించారు. అలాగే ఇందిరమ్మ కాలనీ వద్ద రూ. రెండు లక్షలతో చేపట్టనున్న కమ్యూనిటీ మండపం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, స్థానిక సర్పంచ్ కొణపల సురేష్ పాల్గొన్నారు.

గడప గడపకు నిధులతో అభివృద్ధి పనులు


మంచినీటి ట్యాంకు ప్రారంభోత్సవంలో జెడ్పీ చైర్‌పర్సన్ విజయ తదితరులు

సోంపేట: గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించిన సచివాలయాలకు ప్రభుత్వం 20 లక్షల రూపాయల చొప్పున మంజూరు చేస్తున్న నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఇస్కలపాలెం సచివాలయం పరిధిలో గడప గడపకు నిధులతో ఏర్పాటు చేసిన మినీ రక్షిత మంచినీటి ట్యాంకును మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో ప్రజా సమస్యలు పరిష్కారమే కాకుండా, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఇటు సంక్షేమం-అటు అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద, మండల కమిటీ అధ్యక్షుడు తడక జోగారావు, పార్టీ నాయకులు ఎస్.రాజు, బి.రామారావు, తిరుపతి పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- జెడ్పీ చైర్‌పర్సన్ విజయ


నీటిని విడుదల చేస్తున్న చైర్‌పర్సన్ విజయ, ఎమ్మెల్సీ రామారావు

సోంపేట:

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. పైడిగాం ప్రాజెక్టు వద్ద 16.80 లక్షల డీఎంఎఫ్ నిధులతో నిర్మించిన వరద రక్షణ గోడను ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి మంగళవారం ప్రారంభించారు. అనంతరం పైడిగాం ప్రాజెక్టు ప్రధాన కాలువ నుంచి ఖరీఫ్ సీజన్‌కు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతుల కోసం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రగతిని వివరించారు. ఎమ్మెల్సీ రామారావు మాట్లాడుతూ.. కాలువలు, చెరువులు మరమ్మతులు చేపట్టి ఆయకట్టుకు సకాలంలో సాగునీరు అందజేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మన దాస్, జెడ్పీటీసీ సభ్యురాలు తడక యశోద, మండల కమిటీ అధ్యక్షుడు జోగారావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, ఏఎంసీ చైర్మన్ బతకల మోహనరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, సర్పంచ్‌లు ఎస్.హరీష్, ఎస్, భాస్కరరావు పాల్గొనారు.

సంక్షిప్తంగా...

సబ్ కలెక్టర్ ఆదేశాలు అమలు చేయాలి

టెక్కలి: చింతలగార సమీపంలో సర్వే నంబరు 8/2లో భూమి వ్యవహారంలో టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి ఆదేశాలను దిగువస్థాయి అధికారులు అమలు చేయాలని బాధిత రైతులతో పాటు సీపీఐ నాయకులు కోరారు. తహసీల్దారు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. అక్రమ రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు రద్దు చేయాలని, వాస్తవ రైతుల పేర్లను వెబ్ ల్యాండ్‌లో నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎ.షణ్ముఖరావు, టి.సత్యం, ఎస్.రామ్మూర్తి, ఎస్.భాస్కరరావు, హెచ్.ఆనందరావు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి సాయం

వజ్రపుకొత్తూరు రూరల్: హైదారాబాద్ జీడిమెట్లకు చెందిన చిన్నారి శివసాయి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న మైటీ హెల్పింగ్ ఫౌండేషన్ ప్రతినిధులు, యువకులు విరాళాలుగా రూ.15 వేలు సేకరించారు. ఈ మొత్తాన్ని చిన్నారి కుటుంబీకులకు మంగళవారం అందజేసి ఆదర్శంగా నిలిచారు. ఫౌండేషన్ ప్రతినిధులు హరీష్, అశోక్, తిరుపతి, రాజేష్ ఉన్నారు.

నేడు పెదబాడాంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

వజ్రపుకొత్తూరు రూరల్: 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని పెదబాడాంలో బుధవారం ఉదయం నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పి.గురయ్యానాయుడు తెలిపారు. మంత్రి సీదిరి అప్పలరాజు కార్యక్రమంలో పాల్గొంటారు.

రైతు సంక్షేమానికి కృషి

కవిటి: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని మండల వ్యవసాయసలహా మండలి అధ్యక్షుడు దువ్వు కృష్ణారెడ్డి అన్నారు. నెలవంక ఆర్‌బీకేలో రైతులకు ఎరువులను మంగళవారం పంపిణీ చేసి మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు కుమార్‌మోహన్‌రెడ్డి, వ్యవసాయ సహాయకుడు పూడి సాయికుమార్ ఉన్నారు.

టీచర్ కుటుంబ సభ్యులకు పరామర్శ

నందిగాం: అన్నాపురం గ్రామానికి చెందిన ఉపాధ్యాయిని బార్నాన రోజా ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ ఆమె కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు. రోజా భర్త సంతోష్‌కుమార్‌తో మాట్లాడి రోజా మరణానికి కారణాలు తెలుసుకున్నారు. ఈయన వెంట ఎస్‌వీ అనిల్‌కుమార్, పోలాకి రామారావు, బల్ల శ్రీనివాసరావు, ఎస్.రోహిణిరావు, ధర్మారావు, బాలు ఉన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

మందస: భేతాళపురం పంచాయతీలో నెలకున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ మామిడి సింహాద్రి, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్సిటీ బోర్డు మెంబరు బత్తిని లక్ష్మీనారాయణ కోరారు. ఈ మేరకు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును మంగళవారం కలిసి విన్నవించారు. భేతాళపురం మెయిన్ రోడ్డు నుంచి సముద్రం వరకు, అలాగే రట్టిలో యువకులు నిర్మించిన క్రీడా మైదానం వరకు విద్యుత్ లైన్ వేయాలని, లక్ష్మీపురం రైతులకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అడతాల మనోజ్, రట్టి వైకుంఠరావు, జుత్తు నారాయణరావు, పాపారావు పాల్గొన్నారు.